# నమ్మరానివాడు

మధురాంతకం రాజారాం

తొమ్మిదంకణాల గారమిద్దెలో ఒకటి రెండు అరల్లో ఆముదం దీపాలు వెలుగుతున్నప్పటికీ, సుబ్బయ్య పడుకున్న చోటమాత్రం కారుచీకటిగావుంది. జరుగుతున్నది చలికాలమైనా కిటికీలు లేని ఆ గదిలో గాలి వెచ్చగా వుంది. సుబ్బయ్య నులకమంచంపైన పడుకున్నాడు. కానీ అతడు పడుకున్నది నిద్రపోవడానికిగాదు, ఆరాత్రి నెలాగైనా వేగించడానికి.

సుబ్బయ్యపని వూబిలో దిగబడిపోతున్నట్టుంది. దిక్కులు తోచడంలేదు. ప్రోనోటులో ముద్రవేస్తేగానీ వదిలిపెటనంటున్నాడు రంగయ్య. 'అలాగే వేస్తాను, తెల్లవారనీ,' అన్నాడు సుబ్బయ్య. 'అబ్బే, అంతవరకూ నేనాగను. ఇప్పటికిప్పుడే ఆపని కాస్తా పూరయిపోవలసిందే! కథయిందాకా వచ్చిన తర్వాత మనిషిపైన మనిషికి నమ్మకం కుదరదు" అంటూ కిర్రుచెప్పులు వేసుకుని కరణంగారికోసం వెళ్ళాడు రంగయ్య.

సుబ్బయ్య గుండె దడదడలాడిపోతోంది ఈ రంగయ్య ఎంతకైనా సమర్థుడు. కరణంగారు యితడి చేతిలో కీలుబొమ్మ. ఇతడెలా వ్రాయమంటే, ఆయనలా వ్రాసేస్తాడు. కళ్ళుమూసుకుని ముద్ర వేసేస్తే తన గతేం కావాలి? తన అలిమేలు గతేం కావాలి?

అసలు రంగయ్యకు దురుద్దేశమేగనుక లేకుంటే యితడు తెల్లవారేదాకా ఎందుకాగకూడదు? ఆలోపల యితడి కొంపేం మునిగిపోతుంది? ఇది తన వూరుగాదు. ఇక్కడ తన మాట మాట్లాడేవారెవరూ లేరు. న్యాయంగా రెండువందలా యాభై రూపాయలకే గనుక తన చేత ప్రోనోటు వ్రాయించుకోదలచుకుంటే, రంగయ్య యిప్పుడిలా తొందరపడవలసిన అవసరమే లేదు.

తనకు చదువురాదుగనుక తను కళ్ళుండీ లేనివాడితో సమానం. రెండువందలాయాభై రూపాయలకు బదులుగా రెండువేల రూపాయలని వ్రాసుకున్నా తనకు తెలిసిఏడవదు. ఇంతకూ పొరబాటు తనదే! రైలు దిగగానే నేరుగా యిక్కడికి రాకుండా, స్టేషను నుంచి అలాగే తన స్వగ్రామానికి వెళ్ళిపోయివుంటే ఎంతో బాగుండేది. అప్పుడిలా చిక్కుబిక్కురించవలసిన దురవస్థ తనకు కలిగివుండేదిగాదు.

సుబ్బయ్య మంచంపైన లేచి కూచున్నాడు. ఈ రంగయ్య ఎంతటి దౌర్జన్యానికైనా వెనుదీసేవాడుగాదు. చేయదలచుకున్న పని చేసి ముగించేదాకా యితనికి నిద్రపట్టదు. ఇక్కడ తామసిస్తూ కూచుంటే మొదటికే మోసంరావడం ఖాయం. ఎలాగైనా పారిపోవాలి. పారిపోయి ఈ రంగయ్యను దూరంనుంచీ వెక్కిరించాలి.

సుబ్బయ్య లేచి మెల్లగా ద్వారాన్ని సమీపించాడు. ఆ ద్వారం హాల్లోకి తెరచుకుంటోంది. హాల్లోనుంచి గడియవేసివున్న తలుపును తీసుకుని నడవలోకి వెళ్ళవచ్చు. నడవదాటగానే పశువుల కొట్టం. కొట్టానికావైపున గుబురుగా పెరిగివున్న కానుగచెట్లు. ఆ చెట్లలోనుంచి సన్నగా కాలిబాట. అంతవరకూ చల్లగా జారుకోగలిగితే ఆ తరువాత అయిదేఅయిదు నిమిషాల్లో రంగయ్య కళ్ళలో కారంగొట్టి అతడికి కనిపెట్టడానికి వీల్లేకుండా పరారీ చిత్తగించవచ్చు.

సుబ్బయ్య హాల్లో ప్రవేశించాడు. గడియ తీసి తలుపు తెరిచాడు. నడవలో అడుగుపెట్టబోయాడు.

"ఎవరక్కడ? ఎవరు తలుపు తెరిచింది?" అంటూ దారికడ్డంగా పడుకున్న రాఘవులు లేచి కూచున్నాడు.

"నేనే...న్నేనే రాఘవులూ! అలా బయటికి వెళ్ళొద్దామని..." అన్నాడు తడబడిపోతూ సుబ్బయ్య.

"ఎందుకూ! బయట పురుగూ పుట్రా వుంటాయి. వెళ్ళిపడుకో" అన్నాడు రాఘవులు.

చేసేదిలేక బిక్కచచ్చిపోయిన సుబ్బయ్య కొట్టులోపలికి వెళ్ళే ఖైదీలా మళ్ళీ గదిలో ప్రవేశించాడు.

పది పదిహేను నిమిషాలు గడచిపోయాయి. కరణంగారి కోసం వెళ్ళిన రంగయ్య యింకా తిరిగిరాలేదు. ఆలస్యం జరుగుతున్న కొద్దీ తప్పించుకుని పారిపోవడం సా సుబ్బయ్య ఆశ సన్నగిల్లిపోతోంది.

ఐనా మళ్ళీ యింకొకసారి ప్రయత్నం ఒకటి చేయదలచు సుబ్బయ్య.

జాగ్రత్తగా పథకం వేశాడు.

హాలు కటువైపున మిద్దెపైకి గది, దానికి కుడివైపున వంటగదీ వు వంటగదిలో నుంచీ పెరట్లోకి వె ఆ తరువాత చుట్టుగోడను దాటడం లెక్కలోని పనిగాదు. ఆ గోడగన కుంటే కన్ను పొడుచుకున్నా కటికచీకట్లో తనని పసికట్టడం రంగ గాదు.

సుబ్బయ్య హాలు దాటుకున్నాడు గదిలోకి తొంగి చూచాడు. ఆగది చీకటి గుయ్యారంలా వుంది. అలా కూడా ఒకందుకు మంచిదే! మంత్రానికి పలుకుదోడు నేస్తం గదా

వంటగదిలో గోడ వెంబడీ పిల్లి దుకు నడవసాగాడు సుబ్బయ్య.

ఇంక నాలుగడుగుల్లో సుబ్బ తలుపు తగిలివుండేదే! కానీ అతడిపాదం గదిలో పడుకున్న డకు తగిలి, "ఒసే అమ్మో! నట్టుంది... లే, లే...ఏదీ అగిపె అంటూ ఆవిడ కంగారుగా లేచి డంతో సుబ్బయ్య గుండె ఆగి పోయినంత పనైంది. అతడొక్కదు ప్రక్కగదిలో పడ్డాడు. అక్క గాలిలా వెళ్ళి తన యథాస్థానంలో పైన కూలబడిపోయాడు.

అతడు మంచంపైన పడుకోగా ద్వారం తెరచుకుంది. ముస్ముందుగా దరు చేతబట్టుకున్న రంగయ్య, అ కరణంగారు మాత్రమే గాక యిం రిద్దరు పెద్దమనుషులు హాల్లోకి వచ్చే

సుబ్బయ్య హతాశుడైపోయాడు.

"ఎక్కడ కూచుందాం?" అ కరణంగారు.

"రండి, చెబుతాను" అంటూ వాళ్ళని వెంటబెట్టుకుని పడమటింట్లో తీశాడు.

ఆ తరువాత వాళ్ళమాటలు సుబ్బ వినిపించలేదు.

పడమటింట్లో కరణంగారిచేత ప్రోనోటు 'తయారు' చేయిస్తుండగా వెపుగదిలో సుబ్బయ్య అలిమేలు వుంటే తనకీ దుర్గతి పట్టివుండేది కా అని లోలోపల కుమిలిపోసాగా

* * *

సుబ్బయ్య అతడి తల్లిదండ్రు కొడుకు. అతడు నిరక్షరకుక్షి యింతకంటే చెప్పుకోదగ్గ కారణం

కనిపించదు. తల్లిదండ్రుల కతడి పైన రావంత గారాము. బడికి వెళ్ళనంటే మానేయమన్నారు. ఈరోజా గాక తే రేపు చదువుకుంటాడనుకున్నారు. సుబ్బయ్యకు పదహారేళ్ళు ఈడువచ్చిన కి అతడు చదువుకోగల రేపుమాత్రం లేదు!

బ్బయ్య చదువుకున్నాడా లేదా అన్న విషయాన్ని పట్టించుకోకుండా కాలచక్రం మళ్ళీ నాలుగయిదు మైలు రాళ్ళను దాటింది. అప్పటికి వృద్ధాప్యం ముంచు: రావడంచేత అతడి తల్లిదండ్రులు అబ్బాయి నొక యింటివాణ్ణిచేసి కళ్ళు మూసుకుందా మనుకున్నారు. అలాగే ఒక అయినింటి ఆడపడుచును తెచ్చి సుబ్బయ్యకు ముక్కు-దాడు వేశారు. అంతటితో తమ కర్తవ్యం



# ★ నమ్మరానివాడు ★

తీరిపోయినట్లు ఒకరివెనుక ఒకరుగా జగన్నాటకం నుంచి నిష్క్రమించారు.

సుబ్బయ్యతండ్రి భూదేవిని నమ్మి, తనూ తినగలిగినంత తిని, ఆశించినవాళ్ళకూ యింత పెట్టి తనక పెను కడతేర్చుకపోయిన రైతు. విచారకరమైన విషయమేమిటంటే ఈ కుమారుడికి ఆ తండ్రివల్ల కులవృత్తికూడా సంక్రమించలేదు. తీరా పెళ్ళయిన తరువాత అతడొకనాడు పొలం దున్నబోగా మాటిగా పూర్వదిశాభిముఖంగా పోవలసిన నాగలి ఈశాన్యంగా వెళ్ళింది. చిరాకుతో ఒళ్ళుమండి, ములుగర్రతో గిత్తల్ని చితకబాదిచి పొలంలో కొన్ని గురుకోణాల్నీ, మరికొన్ని లఘుకోణాల్నీ చిత్రించి అసుధుసురంటూ సుబ్బయ్య యిల్లు చేరుకున్నాడు.

"అదేమిటి మామా! అప్పుడే వచ్చేసేవు!" అంది అలిమేలు.

"నేను సేద్యం చెయ్యను" అన్నాడు సుబ్బయ్య.

"ఐతే మరేంచేస్తావు?" అంది అలిమేలు.

సుబ్బయ్య తల పైకెత్తి భార్యముఖంలోకి చూచాడు. తినేదో ఒకటి చేయకపోతే పూటకు చెల్లు లేదే అలిమేలు!

ఏంచేయునురా భగవంతుడా అని తలపట్టుకుని కూచున్నాడు సుబ్బయ్య.

ఈ సందిగ్ధావస్థలో సుబ్బయ్యకు ఆతడి దూరబంధువు రంగయ్య దేవళంపేట తిరణాలలో తారసిల్లాడు.

"ఒరేయ్ సుబ్బయ్యా! మీ నాన్న పోయాడటగా! నువ్విప్పుడేంచేస్తున్నావు?" అని పలకరించాడు రంగయ్య.

"నా ఒక్కడివల్ల సేద్యం సాగేటట్టు కనపడ్డంలేదు రంగయ్యమామా! అందుచేత యిప్పుడు నేనేమీ చేయడంలేదు" అన్నాడు సుబ్బయ్య.

"బంగారంలాంటి కుర్రాడివి! కుండల్లో గుర్రాలు తోలడమేం కర్మంరా! నామాట విను. నేనెలాగూ నెల్లూరు వ్యాపారం చేస్తున్నాను. నువ్వు మీవూరి చుట్టుప్రక్కల సరుకు కొనుగోలు చేసిపెట్టు. నేను లారీలు తీసుకొస్తాను. రైతులకు డబ్బు ముట్టజెప్పి సరుకు తీసుకెళ్తాను. అదేమిట్రోయ్, అలా మిణకరిస్తున్నావు. ఇందువల్ల నీకు లాభించేదేమిటనే గదూ? అదే చెబుతున్నాను. నీకు మూటకు పావలా కమీషను," అన్నాడు రంగయ్య.

సుబ్బయ్య మురిసిపోయాడు. భలే భలే! తన జాతకంలో శుక్రమహార్దశ ప్రారంభం కాబోతున్నదలే వుంది. లేకుంటే తను తిరణాలకు వెళ్ళివుండేవాడు కాదు. వెళ్ళినా రంగయ్య కనిపించివుండేవాడు కాదు. కనిపించినా ఈ సలహా చెప్పివుండేవాడు కాదు.

ఇంటికి వెళ్ళగానే భార్యను పిలిచి, సగర్వంగా ఛాతీ విరిచి "ఇదిగో అలిమేలు! నేను వ్యాపారం చేయబోతున్నాను," అన్నాడు సుబ్బయ్య.

"నువ్వా! వ్యాపారమా! నీవల్ల వ్యాపారమేం చేతనవుతుంది మామా" అంటూ విస్తుపోయింది అలిమేలు.

"ఇవ్, వూరుకో! ఆడదానివి. నీకేం తెలుస్తుంది" అని విసుక్కున్నాడు సుబ్బయ్య.

సుబ్బయ్య కమీషను వ్యాపారంచేసింది ముచ్చటగా మూడు నెలలుమాత్రమే! ఈ మూడుమాసాల్లో అతడు రంగయ్యకు వెయ్యి మూటలబెల్లం కొనుగోలు చేసిపెట్టాడు. లెక్కగట్టి చూచుకోగా తనకు రంగయ్య రెండువందల యాభైరూపాయలు యివ్వవలసినట్టు తేలింది. 'తొందరేముందిలే రంగయ్యమామా! నిదానంగా యిద్దువుగానీలే" అన్నాడు సుబ్బయ్య.

సుబ్బయ్య ఎదుటివాళ్లను యిట్టే నమ్మేస్తాడు. వాళ్ళుగూడా తనవిధంగానే నమ్మినట్టు భావిస్తాడు!

ఓ రోజురాత్రి సరుకు లారీ ఎక్కిస్తూ రంగయ్య "ఏమిట్రోయ్ సుబ్బయ్యా! నువ్వీ తడవ నెల్లూరు వెళ్తావా" అన్నాడు.

"ఓ అదెంతపని!" అన్నాడు సుబ్బయ్య.

"వెళ్ళి వూరికే తిరిగి రావడంగాదు. నాకింటిదగ్గర కొందరపనులున్నాయి. లేకుంటే నిన్ను వెళ్లమనేవాణ్ణిగాను. పోనువావును పేటలో ఒక మండీవాళ్ళు మనకు డబ్బివ్వాలి. నేను చీటీవ్రాసి యిస్తాను. చీటీ చూడగానే వాళ్ళు డబ్బిస్తారు. కానీ వాళ్ళిచ్చే డబ్బును నువ్వు భద్రంగా తీసుకురావాలి. రైళ్ళల్లో. బస్సుల్లో డబ్బు చేతబట్టుకుని ప్రయాణం చేయడమంటే నోటిమాటగాదు. ఆదమరిచావో జేబుఖాళీ!"

పాపిష్టిమనిషి! ఆ రంగయ్యనోట్లో 'విషపలు' వుందో, ఏమిటోగానీ అతడన్నంతపనీ అయింది.

అప్పటికే ఎంతోనయం! మండీవాళ్లు ప్రస్తుతం తమకు డబ్బుతో 'నిండాడిమాండు'గా వుందని, ప్రేలి ముద్రవేయించి సుబ్బయ్య చేత రదుపుసీచ్చుకుని అయిదువందల రూపాయలుమాత్రమే యిచ్చిపంపారు. సుబ్బయ్య డబ్బును జాగ్రత్తగా ప్రక్కజేబులో వుంచుకుని రైలెక్కాడు. రాత్రివేళ ప్రయాణం. రైల్లో అప్పుడప్పుడూ సుబ్బయ్యకు కునుకు పట్టింది. మేలుకున్నప్పుడల్లా అతడు జేబును తడివి చూచుకున్నాడు. చూచినప్పుడల్లా డబ్బు పదిలంగానేవుంది. కానీ తీరా అతడు దిగవలసిన స్టేషను వచ్చేసింది. జేబు జేబుగానే మాయమైపోయింది.

డబ్బు పోయిందన్న దిగులు, రంగయ్య తనను వ్యాపారానికి అసమర్థుడిక్రింద లెక్కగడతాడేమోనన్న జంకు, ఈ డబ్బులో తనకు రావలసిన కమీషనుగూడా ఏపేట కలసి నసేగదా అన్న నిస్పృహ—ఈ భావాల ముప్పిరిలో మనసు బేజారెత్తిపోతుండగా స్టేషనునుంచీ పదిమైళ్ళదూరంనడిచి సుబ్బయ్య రంగయ్యతో జరిగిన వర్తమానం నివేదించుకున్నాడు.

"ఏమిట్రోయ్ సుబ్బయ్యా! నాతో పరాచికాలాడుతున్నావేమిటి?" అన్నాడు రంగయ్య.


"కాదు రంగయ్య మామా! దేవుడితోడు. డబ్బుపోయిన మాట నిజం" అన్నాడు సుబ్బయ్య.

కానీ రంగయ్య సుబ్బయ్య గోడును వినిపించుకోలేదు. నాడబ్బు నాకక్కడ పెడ్తేగానీ అడుగుదాటి కదల నివ్వనని మొండికి కూచున్నాడు.

"పోనీలే మామా! నువ్వలాగంటే నేనేం చెప్పగలను? నాకు రావలసిన రెండువందలా యాభైరూపాయలు పోనూ మిగిలిన డబ్బుకు బాండు వ్రాసిస్తాను" అన్నాడు సుబ్బయ్య ఏడుపుముఖం పెట్టి.

"ఓహో, నీ ఎత్తు అదన్నమాట! నీ డబ్బు రాబట్టుకోడానికి నువ్వీవుపాయం పన్నావు. అంటే ఏమిటి? నాపైన నీకు నమ్మకం లేకపోయింది. ఆ వ్రాసిచ్చే బాండేదో యిప్పుడే వ్రాసివ్వు. నేను వెళ్ళి కరణంగారిని కేకేసుకొస్తాను." అంటూ చెప్పులు తొడుక్కున్నాడు రంగయ్య.

సుబ్బయ్య తెల్లబోయాడు. ఓ పిసరంత దూరంనుంచీ యిలా పరుగుసా బారుగా రావడం జరిగిందిగదా, ఈ రంగయ్య తన తిండితిప్పల్ని గురించి విచారించడు. డబ్బు పోయిందంటే ఆ మాట చెవిలో వేసుకోడు,



యునైటెడ్ కమర్షల్ ముద్రాక్షరశాల
బ్రాంచి: విజయవాడ.

ఇదంతా తను కోరికోరి చేసిన మోసమే అయి నట్టు ఈ కాసంతకే తనపైన కత్తిగట్టేశాడు. మనిషిని మనిషి చేరువకు దెచ్చే నమ్మకాల లంకె యింత బలహీనమైందా?

ఆ మాటకొస్తే రంగయ్య తననేనాడూ నమ్మలేదేమో! ఈనాడు కాస్త సందు దొరకగానే తనను పిడికిలిలో చిక్కించుకోవాలనుకుంటున్నాడేమో! ఈ రంగయ్యది కోతిపట్టు. ఒకసారి యితడిచేతిల్లో తగులుకుంటే, యితడు తన అంతు కనుక్కోందీ వదిలిపెట్టడు...

ఏంచేయాలి? తనిప్పుడేంచేయాలి?

*   *   *

సుబ్బయ్య ఓ అరగంటసేపలా మంచంపైన పడుకున్నాడు. పడమటింట్లో పెద్దమనుషుల ప్రాతకోతలింకా కొనసాగుతూనే వున్నాయి. ప్రోనోటు వ్రాయడానికి అయిదునిమిషాలు పడుతుంది. లేదంటే పది నిమిషాలు. వీళ్ళింతసేపటినుంచీ యిలా చెవులు కొరుక్కుంటున్నారంటే ఏదో గూడుపుఠాణీ చేస్తున్నారన్నమాటే!... సుబ్బయ్యకు తనపైన తనకే చెప్పరానంత కోపం వచ్చింది. జరుగబోతున్నది మోసమన్న సంగతి తెలిసితెలిసీ తనిలా కాళ్ళు చేతులూ ముడుచుకుని మంచంపైన పడుకుంటే ఏం లాభం? మగపుట్టుక పుట్టినతర్వాత మనిషికి కాస్తా తెగువవుండాలి. ఆ తెగువ లేకపోతే తీరా చేతులు కాలినతర్వాత ఆకులు పట్టుకోవలసివస్తుంది.

సుబ్బయ్య లేచాడు. మెల్లగా పడమటింటి ద్వారందగ్గరికి నడిచాడు. తలుపుకు చెవిఒగ్గి గుసగుసల్ని వినడానికి ప్రయత్నించాడు.

"ఇంతచేసీ వాడు గుర్తువేయడానికి ఒప్పుకోకపోతే?..." కరణంగారి గొంతుక.

"ఇక్కడ మేం నలుగురమున్నదెందుకు? వేయకపోతే వాడిచేత వేయించడం మాచేత కాను" రంగయ్య కంఠం.

సుబ్బయ్య ఒక క్షణం భయంతో బిర్రబిగుసుకుపోయాడు. కరణంగారు వ్రాసిముగించింది ప్రోనోటో, కాక అడమానపత్రమో, లేక మరొకటో తనకు తెలియదు. వాళ్ళు చెప్తున్నచోట తను గుర్తు వేయలేదు. వేయకుంటే వాళ్ళు వూరుకోరు. తన ఒళ్ళు హూనంచేసైనా రంగయ్య అతడి కార్యం సాగించుకుంటాడు ... సుబ్బయ్య ఒకసారి ఏడుకొండలవాడిని తలచుకున్నాడు. ధైర్యం తెచ్చుకున్నాడు. ఒకటి రెండు క్షణాలు ఆలోచించాడు. చరచరా పోలుదాటాడు. మిద్దెమెట్లెక్కాడు. మంచు పడుతుండడం వల్ల పైన ఎవరూ పడుకోలేదు. మిద్దెపైన నిల్చుని సుబ్బయ్య చుట్టూరా కలయపరికించాడు. వెనకవైపున గోడకు రెండుగజాల దూరంలో ఓ కసువుదిబ్బ వుంది. ఇప్పుడాలోచించాలో కాదో దాని కెడము లేదు. అతడు పిట్టగోడపైకెక్కి నప్పించి దిబ్బపైకి దూకాడు మదురుబండను పూతగా పట్టుకుని చుట్టుగోడను అవలీలగా దాటేశాడు పరుగు లంకించుకున్నాడు.

అప్పటికి అర్ధరాత్రి దాటింది. చీకటి దట్టంగావుంది. సుబ్బయ్యవీధి వెంబడీ పరుగెడుతున్నాడు. వీధి, అరుగులతో సహా నిర్జనంగా వుంది. ఊరు నిశ్శబ్దంగా వుంది. కానీ ఈ కుక్కలకేం పోయేకాలమో, అవి తమ పుట్టిమునిగినట్టు మొరగసాగాయి!

కుక్క అకారణంగా మొరగదన్న విషయాన్ని బాగా ఎరిగిన జాగ్రత్తపరులు కొందరు తలుపు తెరచుకుని ఈవలికి వచ్చారు. వాళ్ళల్లో కొందరి పిల్లికళ్ళకు ఆచీకటిలో పారిపోతున్న మనిషి కనిపించనే కనిపించాడు.

వెంటనే వాళ్ళు 'దొంగ, దొంగ' అని కేకలు పెట్టేశారు.

ఊరి పొలిమేర దాటుతున్న సుబ్బయ్యకు గూడా ఈ గోల అస్పష్టంగా వినిపించింది.

రాళ్ళూ, రప్పలూ ముండ్లూ, గుండ్లూ అని చూడకుండా సుబ్బయ్య చీకటిని దూసుకుంటూ ముందుకు పారిపోతున్నాడు.

కానీ ఎంత దూరమని అలా పరుగెత్తగలడు సుబ్బయ్య! డబ్బు పోగొట్టుకున్న తర్వాత అతడు పచ్చి మంచినీళ్ళు త్రాగలేదు. రాత్రి రంగయ్యపుణ్యమా అని పస్తే పడుకున్నాడు. కడుపులో కొక్కులు త్రిప్పుతున్నాయి కాళ్ళు గాలిలో తేలిపోతున్నాయి....

సుబ్బయ్య వెనుదిరిగి చూచాడు.

లాందర్లు తరుము కొస్తున్నాయి.

*   *   *

ఏతద్విధంగా ఆరోజు రాత్రి మలికోడి కూసేదాకా రంగయ్య పరివారానికీ, సుబ్బయ్యకూ పరుగుపందెం కొనసాగింది.

నలుగురూ నాలుగు మూలలనుంచీ కుందేలిని వలలోకి పరవ దోలినట్లుగా పైకొచ్చేసరికి సుబ్బయ్య ఆశ వదులుకుని కోడువారవేపచెట్టు క్రింద కుప్పకూరలా కూలిపోయారు.

"పట్టుకోండి. పెడరెక్కలు విరిచికట్టండి." అంటూ వెనుకవైపునుంచీ హుకుమిచ్చాడు రంగయ్య.

"నన్ను కొట్టండి. కోయండి. ఏమైనా చేయండి. కాగితంపైన ముద్రమాత్రం వేయను" అన్నాడు సుబ్బయ్య.

"ఎందుకు వేయవు? నా డబ్బు దిగమింగేసి కూచుందామనుకున్నావట్రా దొంగవెధవా!" అని గర్జించాడు రంగయ్య.

ఇంకతను చెప్పవలసిందేమీ లేనట్టు సుబ్బయ్య మౌనం వహించాడు.

"ఇంకా చూస్తున్నారా! పట్టుకోండి. వ్రేలికి కందెన పూయండి" అంటూ జేబులోనుంచీ కాగితాన్ని పైకితీశాడు రంగయ్య.

ఒక్కుమ్మడిగా రంగయ్య అనుచరులు సుబ్బయ్యపైన పడ్డారు. ఇద్దరు అతడి కాళ్ళను కదలకుండా పట్టేశారు. ఇద్దరు అతడి చేతుల్ని నొక్కారు.

సుబ్బయ్య గింజుకున్నాడు. ఎలుగెత్తి అరిచాడు. బొటనవ్రేలికి కందెనపూయడానికి వీల్లేకుండా వ్రేళ్ళనుగట్టిగా ముడుచుకున్నాడు.

"మక్కెలు విరగదన్నండి. చితక పొడవండి. చావకొట్టండి" అంటూ వుత్తరువులు జారీచేస్తున్నాడు రంగయ్య.

ఇంతలో "ఆగండాగండి! ఏమిటీగొడవ?" అంటూ అక్కడో పెద్దమనిషి ప్రత్యక్షమయ్యాడు.


అతడు మల్లెపువ్వులాంటి దువ్వలువ కట్టుకున్నాడు. పైన పొడుగాటి జుబ్బా వేసుకున్నాడు ఉలన్‌స్వెటర్ తొడుక్కున్నాడు తలకు మఫ్లర్ చుట్టుకున్నాడు. గాంభీర్యం వుట్టిపడుతున్న వేషభాషలతోనూ, హావభావాలతోనూ అతడలా ముందుకు వచ్చేసరికి రంగయ్యమనుషులు సుబ్బయ్యను వదిలిపెట్టి కాస్తా దూరంగా జరిగారు.

"మధ్యలో నువ్వెవడివి! ఇతడు నాసొమ్ము ఎగొట్టి పారిపోతున్నాడు" అన్నాడు రంగయ్య.

"పారిపోతుంటే! నువ్వెళ్ళి కోర్టులో దావా వేసుకో! అంతేగానీ యితనిపైన దౌర్జన్యం చేయవచ్చునని నీకు రూలెక్కడుంది?" కటువుగా ప్రశ్నించాడు పెద్దమనిషి.

(64-వ పేజీ చూడండి)

మీరు మలబార్ గోరీ టాయిలెట్ సబ్బును ఎన్నుకొన్నది మిక్కిలి సరి.




ది వెజిటబుల్ సోప్ వర్క్సు,
కోజికోడ్-1.

# నమ్మరానివాడు

(35-వ పేజీ తరువాయి)

రంగయ్య మెత్తబడాడు. "అది గాదండీ! వీడిపైన నమ్మకంపెట్టి నెల్లూరికి పంపాను. డబ్బు తీసుకొస్తుండగా వీడికి పెడబుద్ధి పుట్టింది. ఎక్కడో భద్రపరిచేసుకుని, జేబు కొట్టేశారని నాకో కట్టుకథ చెబుతున్నాడు..." అంటూ రంగయ్య సంజాయిషీ చెప్పబోడానికి ప్రయత్నించాడు.

"కట్టుకథ అని నువ్వనుకుంటున్నావు. కానీ అది ఎందుకు నిజమే కాగూడదు?"

"ఐతే వాడబ్బకు యితడి పూచీ లేదంటారామీరు!"

"ఉంటే! నయాన వసూలు చేసుకో!"

"నయంగా యివ్వకపోతే?"

"కోర్టుకు వెళ్లు"

రంగయ్యకు ఒళ్లు మండింది. అతడా పెద్దమనిషివైపు చుర చుర చూశాడు. ఇతగాడు తనఎత్తుల్ని సాగనిచ్చేటట్టు లేడు. పైగా భళ్ళున తెల్లవారిపోయింది. ఇలాగే మరి కొంతసేపిక్కడ రభ్బ జరిగితే ఒకరొకరుగా మనుషులు గుమిగూడిపోయేఅవకాశం" వుంది.

కోరలువూడిన నాగుపాములా బుసలు కొడుతూ రంగయ్య తన సహచరులకు సైగ చేసుకుని తిరిగి చూడకుండా స్వగ్రామానికి దారి తీశాడు.

"బాబ్బాబూ! తమకు పది వేలుదండాలు. మీ మేలు నేనీజన్మలో మరిచిపోను" అంటూ చేతులు జోడించాడు సుబ్బయ్య.

"వీడెవడో జిడిబంకలాంటి మనిషిలా వున్నాడు. చూచిచూచీ నువ్వు వీడికి సరైన శాస్తి చేస్తావనేవుంది! వెధవ. ఏడ్చి చావనీ" అన్నాడా పెద్దమనిషి!

"అయ్యయ్యో, మీరూ అలాగే సెలవిస్తున్నారేమిటిబాబూ! భగవంతుడి సాక్షిగా చెబుతున్నాను, డబ్బు పోయినమాట నిజం. నే నేపాపమూ ఎరుగను" అన్నాడుసుబ్బయ్య.

పెద్దమనిషి తేలిగా నవ్వేశాడు. "ఇదిగో అబ్బాయ్! అతగాడికి బెబ్బెబ్బే" అన్నట్టుగా నువ్వు నాకూ బెబ్బెబ్బే అంటున్నావు. వద్దు. నేనావులిస్తే ప్రేవులు లెక్కబెట్టే వాణ్ని. ఇంతకూ నువ్వు చేసి... నేను చెప్పడంలేదు. లోకంలో... యివ్వని మొండివాళ్లున్నంతవరకూ... విడువని చండిగాళ్లుగూడా ఉం... సింకే! పోనీలే, యిప్పుడీ సొ... నేను నీకు మేలుచేసినట్లు ... కున్నావు. ఎప్పటికప్పుడు ... ప్రత్యుపకారం చేయడం మంచి... ఋణం వుంచుకోగూడదన్నా... నీయిష్టం. మేలుచేయడం ... ఆ మేలును ఎదుటివాడు మర... కున్నాడా, మంచిదే! ఉం... పోనీ—ఎవడిపాపాన వాడేపో...

సుబ్బయ్య కాసేపు నిర్విణ్ణు... ఆపిమ్మట మెల్లగా తేరుకుని చిర... చొక్కా పైజేబులో వుంచుకున్న... నొక్క రెండురూపాయల నో... ఆ పెదమనిషికి సమర్పించుకుం... దయ! కొండంత దేవుడికి కొం... దొరుకుతుందాబాబూ! నాకు ... దండి" అన్నాడు.

## ★ కేటూ - డూప్లికేటూ ★

(42-వ పేజీ తరువాయి)

లోకి బాల్చి జాగ్రత్తగా దింపింది. ఏమిటీవింత? రాజు పొదలచాటునుంచి పాకుకుంటూ వచ్చి నూతిదగ్గిరున్న బండరాయిపక్క కూర్చున్నాడు.

'ఏం ఇంత ఆలస్యమైంది?' లోపల్నుంచి వినిపించింది.

రాజు గుండె 'ఝల్లు' మంది. ఆనాడు మహారాజు పన్నెండవరోజున సాక్ష్యమిచ్చిన 'ఆకాశవాణి' ఇదే! సందేహంలేదు, ఈ గొంతుక రంగడిది!

'ఇప్పటికేనా తీసుకొచ్చేను సంతోషించండి. ఇంతవరకూ ఈ చుట్టుపట్ల ఎవరో ఒకరు ఉండనే ఉన్నారు. అయినా ఇదేం సాహసం! నూతిలో కాపురమా! ఇలా ఎన్నాళ్లు వెలిగిద్దామనీ?"

'ఇంకెంత? మహాఅయితే రెండు మూడు రోజులు! ఆ వెధవ రాజుగాడు నేను ఊళ్ళో లేనను కొని ఎప్పుడు ఊరు విడిచిపోతాడా అని చూస్తున్నాను. మరేంచెయ్యను? వాడు సామాన్యుడుకాడు. పైన ఎక్కడవున్నా పట్టుకుతీరతాడు. రెండుసార్లు నన్ను మోసంచేశాడు!'

'ఎదుటపడితేమాత్రం ఏంచేస్తాడండీ?'

'జరిగిన గొడవ నువ్వెరగవు. నిన్నగాక... నా కబురంది నువ్వు రామాపురంనుంచి ... మా సంగతి నీకేంతెలుసు? ఎదురుపడి అ... ఇంత కథెందుకు, ఈ మోసాలెందుకు? మొ... నన్ను మోసంచేసిన వెధవ వాడే! ఎదుటపడి... నట్టు పదివేలూ పంచియివ్వాలి. ఇంత కష్ట... నగంవాటా యివ్వనా?'

'సరేలెండి. ఇవాళ వంటేమైనా ...'

'ఘట్టిగాఉంది. పనసకాయకూర మీ... భోజనమైపోయింది. గిన్నెలు బాల్చిలో ... పైకి తోడేయ్, ఏమిటాలోచిస్తున్నావ్? ... నీ మొహమైనా కనబడదు. ఆఖరికి ఇలా... వచ్చింది. కానియ్ ఏంచేస్తాం! రేపు ... వచ్చెయ్. ఇక వెళ్లు, ఎవరైనా చూస్తారు.'

ఆవిడ బాల్చి తాడూ తీసుకుని వె... ఆ నూతిలో పక్కకి లోపల గుహల్లా ... రంగ డందులో ఉంటున్నాడనీ రాజు గ్రహి... పోయాడు. రంగడు సంగతులు పూర్తిగా ... రాజు ఉద్దేశం పూర్తిగా మారిపోయింది. ... మోసపుచ్చడం? అదే యిప్పుడు రాజు... సమస్య. (...

Printec ano Publisheo for Nageswara Rac Estates (Private) Ltd., by S. Radha Krish...
The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Samb...